## సంక్షేమ పథకాలతో అందరికీ లబ్ధి



మహారాజ్‌గంజ్‌లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్, అక్టోబర్ 25 : సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలతో అందరికీ లబ్ధి చేకూరుతోందని బీఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్ కుమార్ అన్నారు. బుధవారం మహారాజ్ గంజ్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. సంక్షేమ ఫలాలు అందరికీ అందాయని, బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సంసిద్ధులై ఉన్నారన్నారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. స్థానికులు బస్తీలో బోర్ పాడైందని.. మరమ్మతులు చేయించాలని కోరగా అధికారులకు ఫిర్యాదు చేసి నూతన బోర్ వేయించినట్లు తెలిపారు. కార్యక్రమం లో నడ్డిపల్లి సురేశ్, పొట్లబతిని వినోద్, కాసువ నారాయణ, దొంగర్ సింగ్, గోపాల్ పటేల్, ఓంకార్ గౌడ్, మయూర్, దేవరాజ్, యోగేశ్ గౌడ్, ఓం శివ, నాగేశ్ పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ మైదానంలో ..
# శ్రీరాముని పట్టాభిషేకం



హారతి ఇస్తున్న హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యేందర్

అబిడ్స్, అక్టోబర్ 25 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ, రాజస్థాని ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో రామాయణ్ మేళా కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీరామ పట్టాభి షేక మహోత్సవాన్ని నిర్వహించారు. రావణాసురుడు, మేఘనాథుడు, కుంభకర్ణుని నిలువెత్తు బొమ్మలను ఏర్పాటు చేసి పటాకులతో దహనం చేశారు. ఈ సందర్భంగా రామాయణంలో ముఖ్య ఘట్టాలపై ఆవిష్కరించిన వైవిధ్య సాంస్కృతిక ప్రదర్శనలు, భారతీయ కళా వైభవాన్ని చాటే విధంగా శాస్త్రీయ నృత్య రీతులు అందరిని సమ్మోహితుల్ని చేశాయి. శమీ పూజ అనంతరం సీత, శ్రీరాముడు, లక్ష్మణుడు వేషధారుల నుదుట తిలకం దిద్ది హారతులు ఇచ్చారు. హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ, గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్, ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్ శ్రీరామ వేష ధారణ చేసిన వారికి తిలకం దిద్దారు. రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్‌రాఠి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు అతిథులను సన్మానించారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో దసరా ఉత్సవాలకు ప్రాముఖ్యత ఉందన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఎకనామిక్ కమిటీ, రాజస్థాని ప్రగతి సమాజ్‌ల ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని కొనియాడారు. రామాయణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవింద్ రాఠి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ఉత్సవాలకు వేలాదిగా ప్రజలు తరలి రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సుమిత్‌రాఠి, గిరిధారిలాల్ డాగా, మనోజ్ జైస్వాల్, నందగోపాల్ భట్టడ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

# 28న భద్రకాళి మాత విగ్రహ నిమజ్జనం

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 25 : ఇసామియా బజార్‌లో ప్రతిష్ఠించి 12 రోజుల పాటు భక్తుల నీరాజనాలు అందుకున్న 55 అడుగుల ఎకో ఫ్రెండ్లీ అమ్మవారి విగ్రహం శనివారం నిమజ్జన వేడుకలకు సిద్ధమవుతున్నది. శ్రీ నవ దుర్గా నవ రాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి యేడాది 55 అడుగుల ఎకో ఫ్రెండ్లీ అతి పెద్ద అమ్మవారి విగ్రహాన్ని కలకత్తా కళాకారులు రూపొందిస్తారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారికి పూజలు,కుంకుమార్చన,ప్రతి నిత్యం మహ హరతి కార్యక్రమాలను గా నిర్వహించారు. 22 ఏండ్లుగా అతి పెద్ద దుర్గా మాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ యేడాది శ్రీ నాగశక్తి భద్రకాళి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజ లను నిర్వహిస్తున్నట్లు శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్, తెలంగాణ గంగపుత్ర ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ చైర్మన్ గులాబ్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

### ఘనంగా శోభాయాత్ర..

శోభాయాత్ర ఇసామియా బజార్‌లోని టెలివిజన్ గల్లీ నుంచి కోఠి ప్రధాన రహదారి శివనాథ్ మిఠాయి భండార్ మీదుగా చాదర్‌ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్థలంలో నిమజ్జనం చేస్తారు. శోభాయాత్రలో 150 మంది కళాకారులు తమ నృత్యాలతో ఆకట్టుకో నున్నారు. యాత్రను అత్యంత వైభవంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న సమితి చైర్మన్ గులాబ్ శ్రీనివాస్

### ప్రత్యేక నీటి పైపులతో నిమజ్జనం



చాదర్ ఘాట్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో వాటర్ ట్యాంకర్‌ల ద్వారా నీటి పైపులతో నిమజ్జనంను వైభవంగా నిర్వ హించనున్నాం నవరాత్రుల సందర్భంగా ప్రతి యేడాది ఒక్కో అవతారంలో అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నాం. శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో శోభాయాత్రతో ప్రారంభమై రా త్రి 9 : 30 గంటల సమయంలో చాదర్‌ఘాట్ సాయిబాబా ఆలయం ఎదురుగా ఉన్న విక్టరీ ప్లే గ్రౌండ్ లో నీటి పైపులతో నిమజ్జనం చేయనున్నాం. **- గులాబ్ శ్రీనివాస్, శ్రీ నవదుర్గా నవరాత్రి ఉత్సవ సమితి చైర్మన్**




### అధికారుల సంఘం కృషి అభినందనీయం

పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కృషి అభినం దనీయమని తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్(టీజీపాలా) రాష్ట్ర అధ్యక్షుడు వై.నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. చక్రవర్తి అన్నారు. బుధవారం నాంపల్లిలోని టీజీవో భవన్‌లో టీజీవో అధ్యక్షురాలు వి.మ మత, ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టీజీవో కోశాధికారి రవీందర్‌కుమార్, టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణాయాదవ్,నగర శాఖ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖాదర్, జీఎన్ చంద్రజ్యోతి, టీజీపాలా సభ్యులు డి.వెంకటేశ్వర్లు, బి.శ్రవణ్‌గౌడ్, పి.ఆనంద్ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, అక్టోబర్ 25**

### సౌత్‌ఈస్ట్ జోన్ కార్యాయాలన్ని సందర్శించిన నగర పోలీస్ కమిషనర్

సైదాబాద్, అక్టోబర్ 25 : ఎన్నికల నేపథ్యంలో సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయాన్ని బుధవారం నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో సైదాబాద్, మలక్‌పేట, చాంద్రాయణగుట్ట, సంతోష్‌నగర్ డివిజన్ల ఏసీపీలతోపాటు 10 పోలీస్ స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లతో సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలు, నిఘా, శాంతిభద్రతల పరిరక్షణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాత్మక చర్యలపై చర్చించినట్లు సమాచారం.

#### ప్రచార సరళిపై ప్రత్యేక నిఘా..

అదే విధంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకుల ప్రచార సరళిపై ప్రత్యేక నిఘాతోపాటు, అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రౌడీషీటర్లు, అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా పెట్టాలని సూచించారు. అదే విధంగా రౌడీ షీటర్లందరినీ బైండోవర్ చేయాలని, పాతనగరంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించినట్లు సమాచారం.

### ఊపందుకున్న ప్రమిదలు, దొంతుల తయారీ

**రంగులు అద్దుతున్న మహిళలు**



దొంతులకు రంగులు దిద్దుతున్న మహిళ

అబిడ్స్, అక్టోబర్ 25 : దీపావళి సందర్భంగా ఇంటింటా ప్రమిదలు వెలిగిస్తారు. నివాసాల్లో దొంతులను ఏర్పాటు చేసి లక్ష్మీ పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రమిదలు, దొంతుల తయారీ ఊపందుకున్నది. ఆసిఫ్‌నగర్‌లో కళాకారులు తయారు చేయడంతో పాటు వాటిని చూపరులు ఆకట్టుకునే విధంగా రంగులను అద్దుతున్నారు. ఆసిఫ్‌నగర్, మహలక్ష్మినగర్ కుమార్‌వాడి ప్రాంతాల్లో వీటి తయారీ జోరుగా సాగుతోంది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని ఆసిఫ్ నగర్, మహలక్ష్మి నగర్ కుమ్మర్‌వాడిలో ఈ తయారీ జరుగుతోంది.

**పదిరోజుల ముందునుంచే విక్రయాలు ..**

లక్ష్మి పూజలకు దొంతులను పెడతారు. కళాకారులు దొంతులను తయారు చేసి వాటికి రంగులు దిద్దే పనుల్లో నిమగ్నమైనారు. దొంతులు ఆకట్టుకునే విధంగా రంగులను మహిళా కళాకారులు అద్దుతున్నారు. పండుగకు 10 రోజుల ముందు నుంచే వీటి విక్రయాలను చేపట్టేందుకు వీలుగా తయారు చేసి సిద్ధంగా ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



రంగులు దిద్దుతున్న కళాకారిణి



### నిమజ్జనానికి ఏర్పాట్లు..

దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలో శ్రీవేంకటేశ్వర ఆలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా జరిగాయి. బుధవారం అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా కొనసాగించారు. బుధవారం సాయంత్రం సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌లో నిమజ్జనం చేశారు. మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా ఊరేగింపుగా బయలుదేరి వెళ్లి నిమజ్జనం పూర్తిచేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, సైదాబాద్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు జగన్నాథం, వెంకటేశ్వర రావు, శ్రవణ్‌రెడ్డి, సురేశ్ రెడ్డి, సన్నీ యాదవ్, వెంకట్, రవి, చింటు, శ్రీకాంత్ పాల్గొన్నారు. **- సైదాబాద్, అక్టోబర్ 25**